


6

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 19-7-2025 పేజీలు : 10

# టిక్కెట్లిచ్చిన వారిని గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా..

**పంచాయతీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమీ లేదు**

**కేంద్ర నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**కరీంనగర్ బీజేపీ ముఖ్య నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

**స్థానిక ఎన్నికల్లో గెలుపు వ్యూహంపై దిశా నిర్దేశం**



**కరీంనగర్ బ్యూరో, జూలై 18, (ప్రజాజ్యోతి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు వస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో మంచి పలుకుబడి ఉన్న నేతలకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారిని గెలిపించుకునే బాధ్యత కూడా తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదని, ఉన్నదల్లా మోదీ గ్రూప్ మాత్రమేనని అదే బీజేపీ గ్రూప్ అని స్పష్టం చేశారు. దయచేసి తనకు గ్రూపులు ఆపాదించొద్దని, ఎవరైనా బండి సంజయ్ గ్రూప్ అని, మరో గ్రూపు వాళ్లమని ప్రచారం చేసుకుంటే వారికి టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, గెలుపు కార్యాచరణపై ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే... ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు."అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని బండి సంజయ్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యేకించి జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, నిధులు కూడా ఇవ్వలేని చెప్పారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

మిగతా 9లో...

## పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , జూలై-18:** మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు.

8



## అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

**కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ**

**మహిళల ఆర్థిక సాధికారతకు కట్టుబడి ఉన్నాం**

**మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్ బ్యూరో, జూలై 18, (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

మిగతా 6లో...

# గంగమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి





**జగిత్యాల టౌన్, జులై 18,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర గుండ్ల శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర గుండ్ల తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా అలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గుడి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్ తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలనువన మహొత్సవ ఏర్పాట్ల పరిశీలన ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగపుత్రులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు గుమ్ముల నర్సిగం, ఆరుమూళ్ళ నరసయ్య, మాజీ కౌన్సిలర్ తోపారపు లావణ్య రజనీకాంత్, జిల్లా ఫిషర్ మెయిన్ కమిటీ చైర్మన్ తోపారపు రజనీకాంత్, తోపారపు రాజు, ఆర్ముల ప్రమోద్,ఆర్ముల భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

### నవ్య బాలికల జూనియర్ కళాశాలలో తాజా కాంతులతో

# కొత్త ప్రయాణం అంటూ ప్రేషర్స్ డే వేడుకలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల పట్టణ ఎస్సై సుప్రియ

### సంబరంగా జరుపుకున్న ఫ్రెషర్స్ డే వేడుకలు




**జగిత్యాల, జులై18,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో 2025 జులై 18 శుక్రవారం రోజున సీనియర్ విద్యార్థినిలు జూనియర్లకు స్వాగతం ఉత్సవాలను ఆనంద ఉత్సాహాల మధ్య పట్టణంలోని కరింనగర్ రోడ్డు లో గల ఆర్ కె కన్వెన్షన్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల టౌన్ ఎస్సై సుప్రియ ఈ సందర్భం గా సుప్రియ మాట్లాడుతూ విద్యార్థినిలు సమాజంలో జరిగే అరాచకాల పట్ల ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించాలని తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి గారి కోరిక మేరకు పట్టుదలతో చదివి మొదటి ప్రయత్నంలోనే పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక అయ్యానని అయినను తాను ఇంకా మంచి స్థానానికి వెళ్లేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతానని, విద్యార్థినిలు కూడా తమ లక్ష్యాలను ఉన్నతంగా ఏర్పరచుకొని వాటి సాధనకు ముందుగా ఒక్కో విజయాన్ని సాధిస్తూ అంతిమ లక్ష్యం వైపు వెళ్లాలని పది మందికి ఆదర్శప్రాయంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు, ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సీటు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆత్మీయతతో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులను స్వాగతించగా, విద్యా సంస్థ పరిపక్వతను, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థుల అబ్బురాన్ని రెట్టింపు చేసేలా కలశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ – “విద్యాభ్యాసం అనేది కేవలం పుస్తకాలపైనే కాకుండా, విలువల పరంగా మన జీవన దిశను నిర్దేశించేదిగా ఉండాలి. ఈరోజు మీరు చేసిన మొదటి అడుగు రేపటి విజయం వైపు తీసుకెళ్లాలి” అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్,కళాశాల సిబ్బంది కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కలశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ సాధనకు ఆత్మవిశ్వాసం, వినయం, క్రమశిక్షణ అనేవి ఎంత ముఖ్యమో వివరిస్తూ స్పూర్తిదాయకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులే సమన్వయంతో నిర్వహించగా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జోష్ తో సాగాయి. పాటలు, నృత్యాలు, స్కిట్‌లు, క్విజ్ పోటీలతో వేడుకలు కాస్తా ఉత్సవంగా మారాయి. జూనియర్ విద్యార్థులు తమలోని కళా ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని ఈ వేదికగా పొందారు. అలాగే “బెస్ట్ ఫ్రెషర్”, “బెస్ట్ టాలెంట్”, “మిస్ ఫ్రెషర్”, “మిస్టర్ ఫ్రెషర్” లాంటి విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సీనియర్ విద్యార్థుల సమర్పణలో “జ్ఞాపకాలు – జ్ఞానం” అనే థీమ్ తో విద్యార్థుల ప్రయాణం ప్రారంభదశ నుంచి ఉన్నత విద్యాకోసమైన సంకల్పం వరకు సాగాలని సూచించే ఓ చిన్న నృత్యాన్ని ప్రదర్శించగా, అందరినీ ఆలోచింపజేసింది. పలువురు తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై కళాశాల నిర్వహణను ప్రశంసించారు. విద్యార్థుల కోసం ఈ స్థాయిలో సాంస్కృతిక, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పాఠ్యేతర కార్యక్రమాలు నిర్వహించడాన్ని వారు అభినందించారు. చివర్లో ప్రత్యేక విందుతో కార్యక్రమం ముగిసింది.ఇలా ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతూ, శ్రద్ధతో విద్యాభ్యాసం చేసేందుకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలి పెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### పి ఆర్ టి యూ టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**జగిత్యాల అర్బన్, జూలై18, ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లాలో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు, జగిత్యాల్ అర్బన్ మండలంలోని కేజీబీవీ ధరూర్ క్యాంప్ వీక్లీ బజార్, పురని పేట్ మోతే గోపాలరావుపేట్ కొత్తవాడ కజీపూర్ పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైమ్ స్కేల్ ,కేర్ టేకర్ నియామకాలు ,సమ్మె కాలానికి వేతనం, వ్యాయామ ఉపాధ్యాయులకు సి ఆర్ టి లతో సమానంగా వేతనాలు ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్నిసమస్యలను పి ఆర్ టి యు టి ఎస్ ద్వారానే సాధించామని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి పద్మ మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ ఉపాధ్యక్షురాలు చందన రాష్ట్ర కార్యదర్శులు ప్రభాకర్ అనుజ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి సుజాత ప్రవీణ్ షఫీ రమేష్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ -143 జిల్లా సహాయ కార్యదర్శిగా ఎండి. సాజీద్ ఎన్నిక



**కోరుట్ల జులై 18 ప్రజాజ్యోతి ప్రతినిధి**
టియూడబ్ల్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ ఆదేశాల మేరకు టియూడబ్ల్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన నేటి మనదేశమ్ జిల్లా స్టాఫర్ మహ్మద్ సాజీద్ అలీ నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణశు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం పట్ల కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్,పాత్రికేయులు అన్వర్ సిద్దీఖీ,మొహమ్మద్ ముసావీర్, అబ్దుల్ రబ్, ఫిరోజ్, సలావుద్దీన్, ఖాదర్, ముక్రం, ఖలీల్, జమీల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.. నూతనంగా ఎన్నికైన సహాయ కార్యదర్శిగా ఎండి సాజీద్ అలీ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన యూనియన్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులు గంగుల రాంగోపాల్, శికారి రామకృష్ణ, అంజు గౌడ్, ముక్కెర చంద్రశేఖర్ తోపాటు తోటి పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యుల సహాయ సహకారాలతో యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు.

## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం



జగిత్యాల టౌన్,జూలై 18, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తులసీ నగర్ ప్రాంతాల నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వ హించారు. డీజే పాటు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు కండ్లపెల్లి చెరువు వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. బోనాల జాతర కార్యక్ర మం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడువాల లక్ష్మణ్, గంగపుత్ర సభ్యులు ఆర్మూర్ నరసయ్య గుమ్ముల నర్సింగం, మాజీ కౌన్సిలర్లు ఆర్ముల పవన్,నవీన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, సముద్రాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రూరల్ మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**బి. సుందర్ ఏ ఏ ఈ పొలాస**

జగిత్యాలరూరల్,జూలై18,ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లా లోని రూరల్ మండలంలోని కొన్ని గ్రామాల్లో 2025 జులై19 శనివారం రోజున 33/11 కేవీ కల్లెడ మరియు లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ ఉన్నందువలన కల్లెడ తక్కలపల్లి, సోమనపల్లి, సంగంపల్లి, హబ్సిపూర్ గుట్రాజపల్లి అనంతారం మరియు లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం తిమ్మాపూర్ గ్రామాలలో మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కాబట్టి విద్యుత్ వినియోదారులు సహకరించాలని అని అన్నారు

## సహకార సంఘాల ఆకస్మిక తనిఖీలు

మల్లాపూర్ జూలై 18,ప్రజాజ్యోతి:



రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, పివోయెస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో యూరియా విక్రయాలను జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిట్టాపూర్,సిర్పూర్,మల్లాపూర్,ముత్యంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో యూరియా విక్రయాల తీరు డీసీవో పరిశీలించారు.రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, పివోయెస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా విక్రయించాలని సూచించారు. జిల్లా సహకార అధికారి వెంట మెట్ పల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏం.శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సహకార సంఘాల కార్యదర్శులు రవితేజ, రాజేశ్వర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రకృతికి పరిరక్షణే మనుగడకు మూలం: మానవుడు మరిచిన మహత్మ్యం

**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**



జగిత్యాల, జూలై18, ప్రజాజ్యోతి:
ఈ భూమి మీద జీవరాశుల ఉనికి పంచభూతాల సమతుల్యత మీద ఆధారపడి ఉంది. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం %–% ఈ ఐదు మూల తత్వాలు మనిషి జీవనానికి మూలస్తంభాలు. ఇవి సమంగా ఉండినప్పుడే ప్రకృతి సుభిక్షంగా ఉంటుంది. ప్రకృతి సుభిక్షంగా ఉన్నప్పుడే మనిషి, మిగిలిన జీవరాశులందరికీ జీవించగల స్థితి ఏర్పడుతుంది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా మానవుడు తన అత్యాశ, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిని అనాదరించి, ఆ శక్తిని నిర్వీర్యం చేస్తున్న దురవస్థ మన కళ్ల ముందే జరుగుతోంది. పురోగమనం పేరుతో అడవులను తునాతునకలుచేయడం, నదులను మలినాలతో నింపడం, గాలి పదార్థాలను విషపూరితమయ్యేలా తయారు చేయడం, భూమిని ప్రాసెస్ చేయని రసాయనాలతో కాలుష్యం చేయడం... ఇవన్నీ మనిషి చేయునట్లు కనిపించే సాధారణ చర్యలే అయినా, దీర్ఘకాలంలో దాని ప్రతికూల ప్రభావాలు భూమి జీవవైవిధ్యాన్ని నశింపచేస్తున్నాయి. ప్రకృతిని మనుషుల అవసరాల కోసం కాదు, అన్ని జీవరాశుల హితానికి ఉపయోగపడేలా కాపాడాలి. కానీ ఇప్పుడు మనిషి ప్రవర్తన చూస్తే, పంచభూతాల సామరస్యం పాక్షికంగా గల్లంతవుతుంది. వాతావరణ మార్పులు, భూకంపాలు, ఉష్ణోగ్రత పెరుగుదల, వరదలు, ఎడతెరిపిలేని వర్షాలు, గాలివానలు %–% ఇవన్నీ ప్రకృతి మనకిచ్చే హెచ్చరికలే. ఇది నాశనానికి అంకురార్పణ. మనిషి ప్రవర్తనలో, అతని ఆలోచనల్లో, ఆశయాలలో ఒక విపరీతమైన దుష్పరిణామం కనిపిస్తోంది. వ్యక్తిగత ప్రయోజనం కోసం ఇతరులను మరిచి, మానవ సంబంధాలను విస్మరించి, మమకారాన్ని దూరం చేసి, ధనాన్ని దేవుడిగా పూజించటం ప్రారంభించాడు. ఒక చిన్న, ఒక పెద్ద అనే విభేదాలే లేకుండా – ప్రతీ మనిషి డబ్బు సంపాదించడమే ధ్యేయంగా మిగిలిపోయాడు. కానీ ఆ డబ్బుతో ప్రాణాన్ని నిలబెట్టకోలేడు. జీవిత రక్షణకు డబ్బు విలవిలలాడుతుంది. కాలాన్ని కొనలేడు. మరణాన్ని ఆపలేడు. ఇక్కడే ఒక గంభీరమైన నిజం మనముందుంది %–% ఈ భూమి మీద శాశ్వతంగా ఉండేది మనిషి కాదు. ఏ జీవరాశి కాదు. శాశ్వతంగా ఉండేది ప్రకృతే. మనం ఎంత ఆధునికంగా మారినా, ఎంత టెక్నాలజీ అభివృద్ధి చేసినా, ఎంత డబ్బు సంపాదించినా, ఎంత అధికారాన్ని సాధించినా, ప్రకృతి ముందు మనం బలహీనులు. మనం ఆగలం కానీ, ప్రకృతిని ఆపలేం. మన జీవితాన్ని ఒక హద్దు వరకు నడిపించగలముగాని, చివరికి మట్టిలో కలవాల్సిందే. మన సైన్సు, మన వైద్యం, మన రోబో టెక్నాలజీ %–% ఇవన్నీ భూమి తలచినప్పుడే వేదనల్లో మునిగిపోతాయి. 110 సంవత్సరాలు బతికినట్టు అనిపించవచ్చు కానీ మిగిలిన శాశ్వత కాలం ప్రకృతి ఆధీనంగా ఉంటుంది. మానవుడు ఒక చీకటి స్నేహితుడిగా మారి ప్రకృతి వెలుగును దోచుకుంటున్నాడు. కాని ప్రకృతి ఒక్కసారి కన్నెరచినప్పుడు మానవుని అహంకారానికి, అతని డబ్బుకు, అతని శక్తికి విలువ ఉండదు. ఆ సమయంలో మనం చేసే అభ్యర్థనలు అర్థం లేనివి. మనం భయంతో తిరిగినా ప్రకృతిని ఆపలేం.ఈ రోజు మానవుడు అహంకార బిందువులో నిలబడి అన్ని మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేసి, ప్రకృతి వ్యవస్థను అపవిత్రం చేస్తున్నాడు. మానవులు భావించాల్సింది ఇది %–% ప్రకృతి మానవునికి కాదుబీ మానవుడు ప్రకృతికి ఒక భాగం మాత్రమే. ప్రకృతిలో భాగం అయిన జీవరాశులు మన చేతులలో బలైపోతే, మనం కూడా ఆ వలయంలోకి రావాల్సిందే. ప్రకృతి శరీరం మనకిచ్చింది, ఆహారం మనకిచ్చింది, గాలి మనం పీలుస్తున్నది, నీరు మనం త్రాగుతున్నది %–% ఇవన్నీ ప్రకృతే. ప్రకృతి మీద ఆధారపడిన జీవితం ప్రకృతిని ద్వేషించడం ఎంత దారుణమో, మనల్ని మనమే నాశనం చేసుకోవడం అంతకంటే ఘోరమైనది. మానవ సమాజం తన ఉనికి కోసం ప్రకృతిని ప్రేమించాలి, పరిరక్షించాలి. అది భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప కానుక.మనిషి డబ్బు మీద, అధికారాల మీద, ఆధునికత మీద బతకడు. అతని శరీరంలో ప్రవహించే జలము ప్రకృతి నుంచి వచ్చింది, అతని శ్వాస గాలి రూపంలో వాయువు నుంచి వచ్చింది, అతని ప్రాణ శక్తికి ఉష్ణత (అగ్ని) అవసరం, అతని మేధస్సుకు ఆకాశ విశాలత అవసరం, అతని ఆహారానికి భూమి భరోసా. ఈ పంచభూతాలను రక్షించకపోతే మన మనుగడ శూన్యమవుతుంది.

ఈరోజు అవసరం ఉన్నది %–% పునరావలోకనానికి. ప్రకృతి మీద మన ప్రేమను తెల్పుకోవాలి. పచ్చదనం పరిరక్షణ చేయాలి. అడవులను పునరుద్ధరించాలి. కాలుష్యాన్ని తగ్గించాలి. ప్రాణి సంపదను కాపాడాలి. ఇది మనందరి బాధ్యత. మనం ఈ బాధ్యతను నిర్వర్తించకపోతే మన పిల్లలు భవిష్యత్తులో గాలిని డబ్బుతో కొనాలి, నీటిని ట్యాంకర్లలో తెప్పించుకోవాలి, ఆహారాన్ని రసాయనాలతో పిండిపోసుకోవాలి. ప్రకృతిని మనం దోచుకున్నాం. ఇప్పుడైనా ఆ పాపాన్ని శుద్ధి చేసుకోవాలి. ప్రతి మనిషి ప్రకృతి ప్రేమికుడిగా మారాలి. నింగి చూసి వణికే దుస్థితిలోకి మన పిల్లల్ని నెట్టకూడదు. మేము వెళ్ళిపోయిన తర్వాత కూడా ప్రకృతి మన పుత్రులకు ఆశ్రయం కావాలి. అది మన బద్ధమైన బాధ్యత.ఏమరి మనం తయారుగా ఉన్నామా ప్రకృతిని ప్రేమించేందుకు? జీవించేందుకు? మనుగడను పరిరక్షించేందుకు?

**ఇది ఆలోచించాల్సిన సమయం.**

**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**
సామాజిక చైతన్యవేత్త ఎ పర్యావరణ ప్రేమికుడు ఎ జీవన తాత్వికుడు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

**- గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుంది**

**- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**



కొడిమ్యాల,జూలై 18,(ప్రజాజ్యోతి):
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ నాయకులు గెలిచేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సూచించారు.మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కొడిమ్యాల మండల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ సకాలంలో అమలు చేయకపోవడం మూలంగా రైతాంగం పూర్తిగా నష్టపోయారని,రైతు భీమాకు 5లక్షలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పేర్కొన్నారు.చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి కొడిమ్యాల మండలంలో జరిగిందని అన్నారు.జడ్పీటీసీ,ఎంపీపీ,సర్పంచుల స్థానాలు పూర్తిస్థాయిలో మెజార్టీ సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని,గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్,మాజీ జెడ్పిటిసి పుణుగోటి ప్రశాంతి–కృష్ణారావు,నాయకులు కొత్తూరి స్వామి,కోరండ్ల నరేందర్ రెడ్డి,రొడ్డ శరత్,ల్యాగల రాజేశం,పర్లపల్లి ప్రభుదాస్,తాండ్రాల శంకురాజ్, మల్యాల మహిపాల్,మల్లేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## ప్రత్యర్థులకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల,జూలై 18,(ప్రజాజ్యోతి): రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచి సత్తా చాటుతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగడానికి బీఆర్ఎస్ నాయకులకు ఎం నైతిక హక్కు ఉందని ప్రశ్నించారు.కనీసం మండలంలో రెండు స్థానాలైన గెలిచి చూపించమని సవాల్ విసిరారు.గత పదేళ్ల రాక్షస పాలనలో ఫోన్ ట్యాపింగ్ చేసి ప్రజా స్వేచ్ఛను హరించారని,కొండగట్టు బస్సు ప్రమాదం జరిగిన పట్టించుకోలే దని అన్నారు.గత పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ఇప్పుడు రేషన్ కార్డులు జారీని నిరంతర ప్రక్రియ చేశామని,దేశంలోనే ప్రథమంగా ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.రైతులకు 25కోట్ల రుణమాఫీ,రైతు భరోసా ఇచ్చి రైతులకు ప్రభుత్వం అండగా ఉందని పేర్కొన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్ పేపర్స్ ఇచ్చామని,రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తామని అన్నారు.ఉచిత కరెంటు,ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.గత పదేళ్ల పాలనలో ఏం చేశారని ఓట్లు అడుగుతారని మండిపడ్డారు. మండల కేంద్రంలో ఉన్న చిలుకవాగును త్వరలోనే ఆధునికరిస్తామని,శాశ్వత ప్రతిపాదికన పనులు చేపడుతామన్నారు.తదనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనితీరును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు గోల్కొండ రాజు,మల్లిఖార్జున్ రెడ్డి,కొండూరి రాజేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

- నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి.
- యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్ధాలపై, సైబర్ నేరలపై చైతన్యాన్ని తీసుకురావాలి.
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్





మల్లాపూర్ జూలై 18,ప్రజాజ్యోతి : ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ పేర్కొన్నారు.వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులలో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు.అనంతరం సిబ్బంది తో పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మల్లాపూర్ ఎస్.ఐ రాజు , ఎస్.ఐ లు అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం పరిశీలన



కొడిమ్యాల,జూలై 18,(ప్రజాజ్యోతి): మండలం కొండాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పరిశీలించారు.మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సతీష్ పాల్గొన్నారు.

# వంటగదిలో శుభ్రత పాటించాలి

**- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

మల్యాల, జులై 18, ప్రజాజ్యోతి: వర్షాకాలం సీజన్ లో వంట వస్తువులు భద్రపరిచే గదిని వంటగదిని శుభ్రంగా ఉంచాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. మల్యాల మండల కేంద్రం లో గల కస్తూర్బా బాలికల పాఠశాలను అలాగే తాటిపెల్లి గ్రామము లో గల బాలికల గురుకుల పాఠశాల లను అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ లో గల వంటగది వంట వస్తువులను భద్రపరిచే గదిని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు మెను ప్రకారం అన్ని అందు తున్నాయా లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట తాసిల్దార్ వసంత , గిర్దావార్ తిరుపతి ,తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



కొడిమ్యాల,జూలై 18,(ప్రజాజ్యోతి): గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పల్లికొండ చిన్నిరాజం(52) కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని బృందావనం రిసార్ట్స్ లో గత 4 సంవత్సరాల నుండి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజువారీగా తన బట్టలు పిండడానికి బాత్రూం కి వెళ్లి బట్టలు పిండే క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో బాత్రూం లోనే కుప్పకూలి మరణించడం జరిగిందని,మృతుని భార్య పల్లికొండ నర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# డ్రై డే ఫీవర్ సర్వే

కొనరావుపేట జూలై.18(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డ్రైడే ఫీవర్ సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి స్ప్రేస్ (స్ప్రే చేయించారు మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన చేశారు నీటి నిలువలు లేకుండా ఉండాలని తెలియజేశారు ఫీవర్ ఉన్నవారికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు ఇందులో డా:వేణుమాధవ్ మండల వైద్యాధికారి సూపర్వైజర్ రఫీద్ సువర్ణ ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్ పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ ఏఎన్ఎం సరిత ఆశాలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు బుక్కులు పంపిణీ



సుల్తానాబాద్ జులై 18(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్కులతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లయన్ వలస నీలయ్య సహకారంతో ఐదు వేల రూపాయల విలువగల నోటు బుక్కులను అధ్యాపక బృందం సమక్షంలో ఈ మేరకు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు పట్టుదల, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే నాణ్యమైన విద్యను నేర్చుకుని, పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా, తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ సమాజంతో పాటు దేశం గర్వించే గొప్ప పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించినందుకు సంతోషిస్తూ..లయన్స్ క్లబ్ ద్వారా సమాజానికి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడుతూ.. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కార్యదర్శి ఎరబెల్లి సుధీర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యాపకులు సతీష్, స్వర్ణలత, సారయ్యలతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిడ్డంగుల ప్రాముఖ్యత పై రైతులకు శిక్షణ



**జమ్మికుంట, జూలై18(ప్రజాజ్యోతి):** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు గిడ్డంగుల నిర్వహణ ప్రాముఖ్యతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జాతీయమొక్కల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ డా. మరియదాస్ మాట్లాడుతూ... రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర రానప్పుడు అమ్ముకోకుండా గోదాముల్లో నిలువ చేసుకోవాలన్నారు. గోదాముల్లో నిల్వ ఉన్న ధాన్యం విలువపై 75% బ్యాంకు నుండి రుణం కూడా తీసుకోవచ్చని సూచించారు. మళ్లీ ధాన్యం ధర మార్కెట్లో పెరిగినప్పుడు అమ్ముకొని లాభాలు పొందడానికి వీలుగా ఉంటుందన్నారు. ధాన్యం నిలువలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఎలుకల నివారణ వివరించారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులు విత్తనం పండించిన తర్వాత మార్కెట్ విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు సంఘంగా ఏర్పడి గోదాముల్లో నిల్వచేసుకుని అమ్ముకుంటే రైతుల ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికే - ఇతర శాస్త్రవేత్తలు ప్రశాంతి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సుమారు 50మంది మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ప ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థులతో తెలుగు సంక్షేమ భవన్ ముట్టడించిన ఆర్ కృష్ణయ్య బీసీ ఉద్యమ నాయకులు



**జగిత్యాల జులై 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 8000 కోట్లు వెంటనే చెల్లించాలని 100 బీసీ కాలేజీ హాస్టలు మంజూరు చేయాలనీ బి.సి. గురుకుల పాటశాలలో 20 శాతం సీట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ నేడు వేలాది మంది విద్యార్థులు నేడు మాసబ్ ట్యాంకులోని తెలుగు సంక్షేమ భవన్ ను ముట్టడించారు గుంపులు గుంపులుగా విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు, పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడంతో పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు, ఈ ముట్టడికి నీలం వెంకటేష్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,జిల్లా పల్లి అంజి, సతీష్, పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, నాయకత్వం వహించారుఈ ముట్టడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ- ఏంటో ముఖ్యమైన స్కాలర్షిప్, ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు విద్య రాజ్యాంగబద్దమైన హక్కు %బాజ/గా/దిజ% లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. పైగా ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నాడు ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశాడు. కేంద్ర ప్రభుత్వం కూడా %బాజ/గా%.లకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ స్కీమును సక్రమంగా అమలు చేయకపోవడం వలన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడుతుంది. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది. ప్రతి ఒక్కడు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నాడు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నాడు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నాడు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు, కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు.ప్రభుత్వం ఈ పథకం స్వరూపాన్ని మార్చి "ట్రస్ట్ బ్యాంక్" ప్రతిపాదన తెచ్చింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించాడు.ట్రస్ట్ బ్యాంకు పేరు మీద ఈ స్కీమును ఎత్తివేసే కుట్ర జరుతుందని హెచ్చరించాడు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.కాలేజీ హాస్టల్లో గురుకుల పాటశాలలో సీట్లు రాక చాల మంది విద్యార్థులు చదువు మనుకుంటున్నాడు. ఈ అదనంగా హాస్టలు మంజూరు చేయాలనీ కోరాడు.ఈ ముట్టడిలో విద్యార్థి నాయకులు నీల వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,జిల్లా పెల్లి అంజి , రాజేందర్ అన్నంతయ్య, పి సతీష్, స్వామి గౌడ్ రవి యాదవ్ భాస్కర్, నిఖిల్,నరేష్,శివ, కౌశిక్ , వంశీ,చందు,నరసింహ గౌడ్, వినయ్,విజయ్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవకుడిలా సేవ చేస్తా

### సుల్తానాబాద్ జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీలో ఉంటా

### బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్, జులై 18(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సుల్తానాబాద్ జిల్లా పరిషత్ సభ్యునిగా, సేవకుడునై వస్తున్నానని, సేవ చేసే భాగ్యం కల్పించాలని,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,సామాజిక సేవకులు, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సుల్తానాబాద్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరాల సుదీర్ఘకాలంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థుల చదువుల కోసం, ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, ఎంతోమంది నిరుపేద మహిళల వివాహానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నానన్నారు. ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అక్కడ ఉంటాడని స్పష్టం చేశారు. రానున్న సుల్తానాబాద్ మండల బీసీ రిజర్వు స్థానం నుండి బి ఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, మహిళలు, యువత, తనకు మద్దతు తెలిపి జిల్లా పరిషత్ సభ్యునిగా అధిక మెజార్టీతో గెలిపించాలని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మండల ప్రజలను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ఏ ఆపద ఉన్నా కానీ అందుబాటులో ఉంటూ ప్రతి యొక్క సమస్యను పరిష్కారం చేసే బాధ్యత తన భుజాన వేసుకుంటానని, మండలానికి పెద్దన్నగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో తాను సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని, అన్ని గ్రామాల సమస్యలు త తెలుసునన్నారు. అంతేకాకుండా తన తండ్రి తాళ్లపల్లి అగయ్య గౌడ్ మరణానంతరం, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఏర్పాటుచేసి, 1000 కి పైగా సామాజిక సేవ కార్యక్రమాలు చేసినట్లు మనోజ్ గౌడ్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ విద్యార్థి మెంబర్గా, మాజీ మంత్రి కేటీఆర్,నియోజకవర్గ ఇన్చార్జిగా, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆశీస్సులతో, సుల్తానాబాద్ మండల నాయకుల ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్న,తనను గెలిపిస్తే మండలంలో ఏ సమస్య లేకుండా అన్నిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా పరిషత్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు.

# 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ జులై 18(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజుల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరిసించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మెస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం మనదని మన దేశంలో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సైతం రాణించాలని గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని వారి సహకారంతో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉఱ్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. ఆర్డీవో బి.గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు,వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, , దామోదర్ రావు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ జేబీపీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

**కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ**

**మహిళల ఆర్థిక సాధికారతకు కట్టుబడి ఉన్నాం**

**మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్ బ్యూరో, జూలై 18, (ప్రజాజ్యోతి)

అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి రైతు వేదికలో పర్లపల్లి, నల్లగొండ మొగిలిపాలెం, పోలంపల్లి గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉత్తర్వు కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని అన్నారు. ఏకకాలంలో రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, రాష్ట్రంలో సుమారు 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాలలో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపారం చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తోందని, తద్వారా వారు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 150 స్వయం సహాయక సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 78 వేలకు పైగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలను

# భవితా కేంద్రాలకు పంపాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ బ్యూరో, జూలై 18, (ప్రజా జ్యోతి)

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను జిల్లాలో ఉన్న వివిధ భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. ముఖరంపురలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న 38 మంది పిల్లల తల్లిదండ్రులకు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలీం కో సంస్థ ద్వారా గతంలో ప్రత్యేక అవసరాలు ఉన్న భవితా కేంద్రంలోని విద్యార్థుల కోసం క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఇందులో పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్ ఏమిటన్నది గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలున్న 38 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించామని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 1485 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా కొంతమందిని మాత్రమే భవిత కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యా యులు వివిధ పద్ధతుల ద్వారా బోధిస్తారని అన్నారు. దీనివల్ల మానసిక దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతినెలా కొంత ఆర్థిక సహాయం కూడా అందుతుందని, అందువల్ల ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను ఈ కేంద్రాలకు పంపించాలని కోరారు. వారి బాధ్యతను ప్రభుత్వం కూడా తీసుకుంటుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన వారిలో చాలామందికి పరిపూర్ణత వచ్చిందని అన్నారు. వీలైనంత మేర మేనరిక వివాహాలు చేసుకోవద్దని, గర్భిణీగా ఉన్నప్పుడు టిఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ స్కాన్ ద్వారా పుట్టబోయే శిశువుల లోపాలను గుర్తించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పది సంవత్సరాల

# పేదవాడి కల నెరవేరాబోతుంది

**నేడు ప్రభుత్వ విప్ చేతులమీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణి**

**కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా**



కోనరావుపేట:జూలై.18(ప్రజా జ్యోతి)

పది సంవత్సరాల పేదవాడి కల నెరవే బోతుందని కోనరావుపేట మండలంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మోసపూరిత అబద్ధపు మాటలు చెప్పారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని, హామీలు ప్రజా ప్రయోజనర్థం చేస్తున్నదని,రేషన్ షాప్ ల ద్వారా వచ్చే దొడ్డ బియ్యం పేదవారు కడుపునిండా తినకుండా వాటిని అమ్ముతున్నారని,పేదవాడు కడుపు నింపే విధంగా బుక్కెడు భువ్వ తినాలని,రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని, పదేళ్లలో పేదవాడికి పెళ్లయ్యి పిల్లలు పుట్టి పెద్దవరైనా వారికీ రేషన్ కార్డులుఇవ్వక, దుకాణాలలో బియ్యం కొని పేదవాడు ఆర్థికంగా నష్టపోయాడని గుర్తు చేశాడు. శనివారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పది సంవత్సరాల తరువాత పెద్దఎత్తున్న రేషన్ కార్డులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేస్తారని పేదవాడి కళ్ళలో ఆనందం చూసే గడియలు వచ్చాయని, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు

## గుండెపోటుతో హుజురాబాద్ ఎసిపి భర్త మహేష్ బాబు మృతి

**- పోలీస్ ట్రైనింగ్ సెంటర్**

**డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మహేష్**



**హుజురాబాద్, జూలై 18, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పి మహేష్ బాబు (55) శుక్రవారం గుండెపోటు తో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే... డిసిపి మహేష్ హుజురాబాద్ కెసిపి నివాసంలో ఉండగా గుండెపోటుతో ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. గమనించిన సిబ్బంది హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మృతదేహాన్ని కరీంనగర్ లోని వారి ఇంటికి తరలించారు. తన భర్త మృతితో ఏసిపి మాధవి తోపాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తన భర్త మృతితో ఎసిపి మాధవి విలపించిన తీరు చూసి పలువురు కంటతడి పెట్టుకున్నారు. ఎస్సై నుండి ఇద్దరు ఒకేసారి సిఐగా, డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. డి.ఎస్.పి మహేష్ బాబు మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రాచపల్లి పాఠశాలలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు

**ఇల్లందకుంట,జూలై18( ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పల్లె రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆషాఢమాస గోరింటాకు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పల్లె రామిరెడ్డి మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఆరోగ్యపరమైన లాభాలు ఉంటాయని తెలిపారు. గోరింటాకులో ఉండే ఔషధ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందన్నారు. గోరింటాకు అందంతో పాటు ఆరోగ్యం ఇస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గండ్రపల్లి పాక్స్ చైర్మెన్ ను పరామర్శించిన వొడితల ప్రణవ్..



**జమ్మికుంట, జూలై18( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతుండగా శుక్రవారం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు.అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు,హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్జీ1లో గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**గోదావరిఖని , జులై 17 (ప్రజా జ్యోతి)**

సింగరేణి ఆర్జీవన్ లోని వివిధ గనులలో పని చేస్తున్న గైర్హాహాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.శుక్రవారం గోదావరిఖని అర్.సి.ఓ.ఏ క్లబ్ లో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ కు జిడికె 1ఇంక్లైన్,2అండ్2ఎ,11ఇంక్లైన్,ఒసి5 తదితర గనులు,డిపార్ట్ మెంట్స్ కు సంబధించిన 378 మంది గైర్హాజరు అయిన ఉద్యోగులకు గాను 109 మంది హాజరయ్యారు.ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్,ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్జీ1 జియం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ ఆవశ్యకత ను వివరించారు.ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి దవఖానలో తగిన వైద్యం చేయించుకోవాలని,దీని వల్ల ఉద్యోగం కాపాడుకోవచ్చునని తెలిపారు.ఉద్యోగులు తప్పకుండా విధులకు హజరై నిర్దేశిత మస్టర్లను పూర్తి చేయాలని,ఉద్యోగులకు సంబధించి 3సంవత్సరాల గైర్హాజరు మస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుండి తొలగించబడతారని హెచ్చరించారు.ఉద్యోగులు మరే ఇతర సమస్యలైనా పరిష్కరించడానికి యాజమాన్యం తోడ్పాటునందిస్తుందని భరోసా ఇచ్చారు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారమార్గం



చూపించారు. 2024 సంవత్సరంలో 100 మాస్టర్లు కుడా నిండని ఉద్యోగులకు, ఈ సంవత్సరం 50 మాస్టర్స్ కుడా నిండని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్,ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సిఎంఓఐఏ వైస్ ప్రసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,డాక్టర్ స్రవంతి,డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు,సీనియర్ పిఒ లు హనుమంతరావు,ఫిరోజ్ ఖాన్,గణేష్,నాయకులు రంగు శ్రీను పాల్గోన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..

**గ్రామాల అభివృద్ధికి పకడ్బంది చర్యలు..**

**గత పాలకులు పేద ప్రజలను నట్టేట ముంచారు..**

**నూతన రేషన్ కార్డుల మంజూరు ద్వారా పేద ప్రజలు ఆనందపడుతున్నరు.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 18:**

ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే తమ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి కనగర్తి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో కలిసి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కాపులపల్లి, కనగర్తి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు మరియు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తున్నామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , జూలై-18:** మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మడిపల్లి, ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు.కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం..

**- పట్టణంలో అన్ని వార్డులను ఆదునికరిస్తాం.. - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 18:** పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం మరియు శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్ల పనులను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ అధికారులతో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డు ప్రతి గల్లీ గల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఇప్పటికీ జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించినటువంటి పెద్దపల్లి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తామని



అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ క్రైం,జులై 18 ,ప్రజాజ్యోతి:** శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి కమీషనర్‌కు స్వాగతం పలికారు. కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా




వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి,కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, రూరల్ పోలీస్ స్టేషన్లోని ఎస్సైలు లక్ష్మారెడ్డి, తాండ్ర నరేష్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూలై -18:**


List of enclosures for Aadhar Enrollments/Updations

ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు.ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు**

## ట్రాఫిక్ సేఫ్టీ కోన్స్ ఏర్పాటు

**పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్**

**ఇల్లందకుంట,జూలై18(ప్రజాజ్యోతి ):**



ఇల్లందకుంట మండలం సిరిసేడు బస్టాండ్ కూడలి లో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సేఫ్టీ కోన్స్ ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట-పరకాల-టేకుమాట్ల కి ప్రధాన రహదారి కావడంతో బస్టాండ్ కూడలి వద్ద తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. గ్రామంలో ప్రతి ఆదివారం వారసంత లో రోడ్డు కి ఇరుపక్కల చిరు వ్యాపారులు క్రయవిక్రయాలు సమయంలో ప్రమాదాల నివారణకు కోసం ఉపయోగపడతాయి అన్నారు.

## గుండె పోటుతో డీఎస్పీ మహేష్ మృతి

**కరీంనగర్ క్రైం,జులై 18 ,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న మహేష్(56) శుక్రవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు,కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న మహేష్ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృత్యువాత పడ్డారు. ఆయన సతీమణి వి మాధవి హుజురాబాద్ ఏసీపీగా పని చేస్తున్నారు. హుజురాబాద్ నుండి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో విధులు నిర్వర్తించేందుకు ప్రతిరోజు వెళ్లి వస్తూ ఉంటాడు,శుక్రవారం ఉదయం ఒక్కసారిగా గుండె పోటుతో కుప్పకూలి పోవడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని సమీపంలోని దవాఖానాకు తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు,మహేష్ మరణంతో డిపార్ట్‌మెంట్‌లో విషాదం అలముకుంది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,జిల్లా పోలీస్ అధికారులు,ఇతర సిబ్బంది సంతాపం తెలిపారు.

## కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సన్మానించిన బిజెపి నాయకులు



కోనరావుపేట:జూలై.18(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని నూతన బాధ్యతలు చేపట్టిన కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె దేవరాజు ను ఈరోజు కొనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా కెడీసీసీ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు రైతులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఇందులో మండల ప్రధాన కార్యదర్శి దడిగే గంగయ్య ఉపాధ్యక్షులు చింతల పరశురాములు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దూర శంకర్ బోయిని నరసయ్య చల్ల జితేందర్ రెడ్డి కడార్ల వికాస్ రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్




కొనరావుపేట్:జూలై.18(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని రైతు వేదికలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం లో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన మరియు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహయోజన పథకాల యొక్క లబ్ధిదారులతో కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫిషరీస్ అసిస్టెంట్ సతీష్ మరియు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ నుండి దిలీప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా చేకూరే ముప్పయి వేల రూపాయలు లోను తీసుకోవాలని సూచించారు మరియు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ డి పి రిజిస్ట్రేషన్స్ గురించి వివరించరు అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా ప్రధానమంత్రి సమృద్ధి యోజన మరియు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహా యోజన యొక్క వివరాలను క్లుప్తంగా తెలిపారు ఇప్పటికే ప్రధానమంత్రి మధ్య సమృద్ధి యోజన పథకం కింద కొనరావుపేట మండలంలోని వివిధ మత్స్య సహకార సంఘాలకు ఆర్థిక సహకారం అందించమని తెలిపారు రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను అందుకోవడానికి ఎన్ ఎఫ్ డి పి రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని అన్నారు.



### టిక్కెట్లిచ్చిన వారిని గెలిపించుకునే

# బాధ్యత నేను తీసుకుంటా..

**పంచాయతీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమీ లేదు**

**కేంద్ర నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**కరీంనగర్ బీజేపీ ముఖ్య నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

**స్థానిక ఎన్నికల్లో గెలుపు వ్యూహంపై దిశా నిర్దేశం**



**కరీంనగర్ బ్యూరో, జూలై 18, (ప్రజాజ్యోతి)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు వస్తాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో మంచి పలుకుబడి ఉన్న నేతలకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారిని గెలిపించుకునే బాధ్యత కూడా తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదని, ఉన్నదల్లా మోదీ గ్రూప్ మాత్రమేనని అదే బీజేపీ గ్రూప్ అని స్పష్టం చేశారు. దయచేసి తనకు గ్రూపులు ఆపాదించొద్దని, ఎవరైనా బండి సంజయ్ గ్రూప్ అని, మరో గ్రూపు వాళ్లమని ప్రచారం చేసుకుంటే వారికి టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, గెలుపు కార్యాచరణపై ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే... ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు."అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని బండి సంజయ్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యేకించి జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, నిధులు కూడా ఇవ్వలేని చెప్పారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. వీటితోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అదనంగా ఎంపీ లాడ్స్ నిధులు, సీఐఆర్ఎఫ్, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీలు, మండలాల్లో అనేక అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మండలాల్లో కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకులున్న చోట వారికే టిక్కెట్లు వస్తాయని, మిగిలిన చోట్ల గెలిచే అవకాశమున్న వారిని గుర్తించాలని సూచించారు.

### కాకతీయ పాఠశాలలో ఘనంగా

# బోనాల పండుగ వేడుకలు..

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**

**ప్రత్యేక ఆకర్షణగా పోతురాజుల వేషాలు**

**సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ**

**కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**



**జమ్మికుంట, జూలై18( ప్రజాజ్యోతి) :**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవిర్నేని సుధాకర్ రావు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీనవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆప్యాయతలను చూపిస్తున్నారని అన్నారు. బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతని సంపత్ రావు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల పాటలపై నృత్యాలు అందరినీ ఆకర్షింపచేశాయి. విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..



